నేటి దినపత్రిక
సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
ఆదివారం | 29 డిసెంబర్ 2024 | పేజీలు 8

## విజయ దీపికతో..



ముచ్చటగా మూడు నెలల్లో 10వ తరగతి పరీక్షలు జరగనున్నాయి. జిల్లా విద్యాశాఖ అధికారులు గత ఏడాది ఉత్తీర్ణత శాతాన్ని అధికమించేందుకు కసరత్తు చూస్తున్నారు. పూర్తి వివరాలను 'సూర్య' ప్రతినిధితో జిల్లా విద్యశాఖాధికారి డాక్టర్ ఆర్.బాలాజీ రావు శనివారం ముచ్చటించారు. వివరాల్లోకి వెళితే..

'సూర్య' ప్రతినిధితో డీఈఓ బాలాజీరావు

సూర్య ప్రత్యేకం

# విజయ శిఖరాలను అధిరోహిస్తాం !

నెల్లూరు, మేజర్‌న్యూస్ బ్యూరో :

**ప్రశ్న : 10వ తరగతి పరీక్షలలో ఈ ఏడాది ఉత్తీర్ణత పెంచేందుకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారు ?**

**డీఈఓ :** జిల్లాలో సెప్టెంబర్ 17వ తేదీ నుంచి నవంబర్ 4వ తేదీ వరకు 100 రోజుల యాక్షన్ ప్లాన్ చేశాం. డిసెంబర్ 1వ తేది నుంచి మార్చ్ 10వ తేదీ వరకు ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా కామన్ యాక్షన్ ప్లాన్‌తో ప్రణాళికాబద్ధంగా ముందుకువెళు తున్నాం.

**ప్రశ్న : మీ 100 రోజుల యాక్షన్ ప్లాన్ అంటే ఎలా ఉంటుంది ?**

**డీఈఓ :** ఇప్పటి వరకు ఉదయం స్టడీ అవర్ పెట్టి సాయంత్రం ప్రతి రోజు పరీక్ష నిర్వహించి విద్యార్థుల ప్రతిభను సమీక్షించడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా విద్యాశాఖ ఇచ్చిన ఆదేశాల ప్రకారం విద్యార్థులను చాప్టర్ వారీగా.. సబ్జెక్టు వారీగా ప్రత్యేకంగా దృష్టి సారించి బోధన చేయడం జరుగుతుంది.

**ప్రశ్న : 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేకమైన స్టడీ మెటీరియల్స్ ఇచ్చారా ?**

**డీఈఓ :** జిల్లాలో అనుభవజ్ఞులైన ఆయా సబ్జెక్టుల ఉపాధ్యాయులచే ప్రత్యేకంగా విజయ దీపిక అనే స్టడీ మెటీరియల్‌ను తయారు

-మిగతా 2లో

# మన్మోహన్ సింగ్‌కు నివాళి



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** మాజీ ప్రధాని, పద్మవిభూషణ్ మన్మోహన్ సింగ్ మృతికి నెల్లూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో మేయర్ స్రవంతి, కమిషనర్ సూర్యతేజలు శనివారం కార్పొరేషన్ ప్రాంగణంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేస్తూ నిజాయితీపరునిగా, నిరాడంబరునిగా, ఆర్థికవేత్తగా సంక్షోభంలో భారతదేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకొచ్చేందుకు అహర్నిశలు కృషి చేసిన మహానుభావుడు మన్మోహన్ సింగ్ అని వారు కొనియాడారు. అదేవిధంగా ప్రపంచంలో భారతదేశం ఆర్థికంగా అగ్ర స్థానంలో నిలబడేందుకు ప్రధాన కారకుడు మన్మోహన్ సింగ్ అని, పేదల ఆకలిని తీర్చేందుకు ఎస్ఆర్ఎసిఎస్ పథకం, విద్యా హక్కు చట్టం, సమాచార హక్కు చట్టం, ఎస్ఈజెడ్, ఆధార్, మహిళలకు ఆస్తి హక్కు చట్టం లాంటి అనేక పథకాలను తీసుకొని వచ్చిన ఆదర్శనీయుడు మన్మోహన్ సింగ్ అని ప్రశంసించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, డీసీపీ పద్మజ, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### గంజాయి, డ్రగ్స్ అమ్మకాలపై..

# కఠిన చర్యలు చేపట్టాలి

**నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి**



నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :

నెల్లూరు నగరంలో గంజాయి, డ్రగ్స్ అమ్మకాలపై కఠిన చర్యలు తీసుకోవాలని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆదేశించారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం నగర పోలీస్ అధికారులు, ఎక్సైజ్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. కొంతమంది అక్రమార్కులు డబ్బుకు ఆశపడి గంజాయిని అక్రమంగా సరఫరా చేస్తున్నారని, ఇటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గంజాయి, నిషేధిత డ్రగ్స్ కారణంగా నేటి యువత భవిష్యత్ అంధకారంలో పడిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా అన్ని కళాశాలల వద్ద పోలీసులు మఫ్టీలలో నిఘా ఉంచాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, నెల్లూరు నగర డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, నెల్లూరు రూరల్ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాస్‌తో పాటు పలువురు సీఐలు, ఎక్సైజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### గత ప్రభుత్వ భూ కుంభకోణాలపై

# చర్యలు ఉంటాయి

సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



వివరాలు 2లో

### ఉదయగిరి అభివృద్ధికి

# అన్నివిధాల సహకరిస్తా

జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ




వివరాలు 2లో

2లో..



# మామూళ్ల మత్తులో.. మైనింగ్ !

- దేవరతిప్పలో చెలరేగిపోతున్న పుష్పాలు
- తూతూమంత్రంగా అధికారుల తనిఖీలు
- దోసేస్తున్న పుష్ప గ్యాంగ్‌లు
- అధికార కనుసన్నల్లో తరలిపోతున్న తెల్లరాయి

కాసులపంట తో కళకళలాడే శాఖ ఏమైనా ఉందంటే అది ఒక మైనింగ్ శాఖ అని పలువురు అనుకొంటున్నారు. జిల్లాలో ఇసుక.. తెల్లరాయి అయినా.. నల్లారాయి అయినా.. అది మైనింగ్‌కు కాసుల పంటే. నన్ను గమనిస్తే.. నిన్ను గమనిస్తా.. అనే ఒకే ఒక సూత్రం మైనింగ్ పనితీరుకు అద్దం పడుతుంది.. ఏసీబీ దాడులు జరిగినా.. ఉన్నతధికారులు హెచ్చరించినా.. ప్రజాప్రతినిధులు విన్నవించినా.. మేము మారం. మా పనితీరు మారదు. దున్నపోతు మీద వాన కురిసినా.. కదలదు, మెదలని చందంగా ఉండటంతో జిల్లాలో ఖనిజ సంపద చైనా లాంటి దేశాలకు తరలిపోతుంది. వివరాల్లోకి వెళ్ళితే..

# మహిళా పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేందుకు దోహదపడండి

## అదనపు కమిషనర్ నందన్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** వ్యాపార వాణిజ్య రంగాల ద్వారా ఆర్థిక స్వయం ప్రతిపత్తిని సాధించి మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు మెప్మా రిసోర్స్ పర్సన్ (ఆర్‌పి) సిబ్బంది దోహదపడాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ నందన్ సూచించారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా మహిళలకు అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాల అమలుపై రెండు బృందాలకు శిక్షణ తరగతులను శనివారం కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో నిర్వహించారు. శిక్షణా తరగతుల్లో అదనపు కమిషనర్ నందన్ పాల్గొని సిబ్బందికి వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. మెప్మా వంద రోజుల కార్యక్రమాలు విజయవంతం చేసేందుకు, అన్ని విషయాలను అవగాహన చేసుకుని ప్రగతి సాధించాలన్నారు. అదేవిధంగా మెప్మా ద్వారా మహిళాల జీవన ఉపాధి మెరుగుపరచి మహిళా పారిశ్రామిక వేత్తలుగా మార్చడమే ధ్యేయంగా ఆర్పీలు పనిచేయాలని మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఏ.రాధమ్మ ఆకాంక్షించారు. కార్యక్రమంలో టీపీఆర్ఓ బాల కృష్ణ, టీఈలు అంకయ్య, సుధాకర్, కాంతయ్య, సీఎంఎంలు కవిత, జరీనా, సీఓలు, రిసోర్స్ పర్సన్ లు పాల్గొన్నారు.



# విజయ దీపికతో.. విజయ శిఖరాలను అధిరోహిస్తాం

*(మొదటి పేజీ తరువాయి)*

చేసి విద్యార్థులకు అందించి నిరంతర సాధన చేయిస్తున్నాం.

**ప్రశ్న : గత ఏడాది ఉత్తీర్ణత శాతాన్ని అధికమిస్తారా ?**

**డీఈఓ :** కచ్చితంగా అధికమిస్తాం.. గతఏడాది 88 శాతం సాధిస్తే, ఈ ఏడాది 95 శాతం సాధించాలని లక్ష్యంగా పెట్టుకొని బోధన చేస్తున్నాం.

**ప్రశ్న : టెన్త్ పరీక్షలు సమీపిస్తున్న సమయంలో సీనియర్ టీచర్లు పదవీ విరమణ చేస్తున్నారు. ఇది విద్యార్థులకు ఇబ్బంది కలుగుతుంది కదా ?**

**డీఈఓ :** ఈ విషయం ఎప్పటికప్పుడు గుర్తిస్తున్నాం. ప్రతి నెల సమీక్షిస్తున్నాం. కొరత ఉన్నచోట ఆయా సబ్జెక్ట్ ఉపాధ్యాయులను ఏర్పాటు చేసి విద్యార్థులకు ఎలాంటి సమస్యలు లేకుండా చేస్తున్నాం. అంతేకాకుండా విద్యార్థులకు బలమైన పౌష్టికమైన ఆహారాన్ని అందించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించాం. దీని కోసం విద్యార్థుల తల్లితండ్రుల సహాయంతోపాటు స్థానిక గ్రామ పెద్దల సహాయం తీసుకోవాలని సూచించాం.

# మామూళ్ల మత్తులో.. మైనింగ్

- దేవరతిప్పలో చెలరేగిపోతున్న పుష్పాలు
- తూతూమంత్రంగా అధికారుల తనిఖీలు
- దోసేస్తున్న పుష్ప గ్యాంగ్‌లు
- అధికార కనుసన్నల్లో తరలిపోతున్న తెల్లరాయి



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన సైదాపురం రెవెన్యూ కార్యాలయానికి వెనుక ఉన్న దేవర తిప్పలో పగలు కూలీలతో రాయి గుట్టలను ఏర్పాటు చేయించుకుని చీకటి అయ్యేసరికి ట్రాక్టర్ల సాయంతో తిప్ప నుండి రాయి కిందకి దించి అక్కడ నుండి లారీలకు ఎత్తి తరలించడం జరుగుతుండటం విశేషం. ఈ మాఫియా దందా అర్ధరాత్రి 2 వరకు ఈ ఆగడాలు కొనసాగుతూ ఉన్నాయి. మండల కేంద్రంలో స్మోక్‌రాయికి పెద్ద గిరాకీ ఉండడంతో పుష్పాలు అంతా మా ఇష్టం అంటూ చెలరేగిపోతున్నారు. మేము చెప్పిందే రేటు.. మేమే కొంటాం.. అంటూ పట్టపగలే కొంత మంది వ్యక్తులు తిరుగుతూ పగలు అందరి దగ్గర ఉన్న రాయిని టన్ను 5 వేలకు విక్రయించి ఈ మాఫియా గ్యాంగ్ తెల్లస్మోక్ రాయి చెన్నైకి టన్ను 40 వేల రూపాయలకు తరలిస్తున్నారు. అధికార యంత్రాంగం తూతూ మంత్రంగా పని చేస్తుందని, సంబంధిత అధికారులకు చెప్పినప్పటికీ స్పందించకపోవడంలో ఈ మాఫియాతో అధికారులకు ఎంత సన్నిహిత భావం ఉందోనని ప్రజలు గుసగుసలాడుతున్నారు. మండల కేంద్రంలో కూతవేటు దూరంలో పోలీస్ స్టేషన్ ఉన్నప్పటికీ.. మాఫియా గ్యాంగ్‌ను అడ్డుకోలేక పోతున్నారెందుకు ? అంటూ వాపోతున్నారు.

**అధికారుల పాత్ర :**

సైదాపురం మండల కేంద్రంలో కూతవేటు దూరంలో తహసిల్దార్ కార్యాలయం ఉన్నప్పటికీ పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలున్నాయి. తిప్పమీద బండ్లు ఉన్నప్పుడు పోలీసులకు సమాచారం ఇచ్చినా.. పోలీస్ యంత్రాంగం కూడా తూతూ మంత్రంగా పని చేస్తుందని ప్రజలు వాపోతున్నారు. ఈ తతంగమంతా అధికారులకు తెలిసే జరుగుతోందా.. అనే అనుమానాలు కూడా వ్యక్తం చేస్తున్నారు. తిప్పమీద ఇంత రాయి తరలిపోతున్నప్పటికీ ఒక బండిని కూడా పట్టుకున్న దాఖలు లేవని, ఇది దేనికి సంకేతం ? ఈ తరలింపులో అధికారుల పాత్ర ఉందని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.

**మైనింగ్ డిపార్ట్‌మెంట్ :**

మైనింగ్ డిపార్ట్‌మెంట్ సైదాపురం మండలంలో గత ప్రభుత్వంలో రాయి యాడ్లు పర్మిషన్లు ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వాటిని తాత్కాలికంగా నిలిపివేసి ఏ యాడ్లో ఎంత స్టాక్ ఉందో గుర్తించి వాటికి పర్మిషన్ ఇచ్చేవరకు ఎత్తకూడదని యార్డ్ యజమానులకు తెలియజేశారు. అయితే మైనింగ్ అధికారుల అనుమతులు లేకుండా మాఫియాదారులు ఖాళీగా ఉన్న స్థలాలను, పొలాలను విచ్చలవిడిగా మాఫియా గ్యాంగ్ రాయి యాడ్లుగా ఏర్పాటు చేసుకొని డంపింగ్ చేసి రాత్రి 11 గంటల నుంచి అర్ధరాత్రి 3.30 గంటల మధ్య లారీలకు లోడులు చేయించుకుని తరలిస్తూ ఉండడం.. మైనింగ్ యంత్రాంగం చూసీ చూడనట్లు వ్యవహరించడం గమనార్హం.

# గత ప్రభుత్వ భూ కుంభకోణాలపై చర్యలు ఉంటాయి

## సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** గత ప్రభుత్వంలో జరిగిన భూ కుంభకోణాలపై విచారణ చేస్తూ ప్రభుత్వపరమైన చర్యలు ఉంటాయని ఎవరిని వదిలిపెట్టమని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం తాళ్లపూడి గ్రామ సచివాలయం వద్ద జరిగిన రెవెన్యూ సదస్సు కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. రెవెన్యూ సదస్సు నిర్వహణ యొక్క ఉద్దేశం గురించి ఎమ్మెల్యే గ్రామస్తులకు తెలియజేశారు. గత ప్రభుత్వంలో చేపట్టిన రీ సర్వే వల్ల రైతుల పడిన బాధల గురించి ఆయన విమర్శలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. రెవెన్యూ సదస్సులు కార్యక్రమా న్ని అధికారులు బాగా నిర్వహించారని ఆయన తెలిపారు. తదుపరి ప్రజల నుండి అర్జీలు తీసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఉదయగిరి అభివృద్ధికి

# అన్నివిధాల సహకరిస్తా

## జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో ఉదయగిరి మండల అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తానని జెడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ పేర్కొన్నారు. శనివారం స్థానిక స్త్రీశక్తి భవనంలో ఎంపీపీ మూలె పద్మజ ఆధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జిల్లా పరిషత్ 15వ ఆర్థిక సంఘం, సాధారణ నిధులతో అన్ని జిల్లాలోని అన్ని మండలాల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. ఉదయగిరి మండలంలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.41 లక్షలతో 9 పనులు, సాధారణ నిధులు రూ.64.20 లక్షలతో 25 పనులు మంజూరు చేశామన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులను ఆహ్వానించి వారి భాగస్వామ్యంతో మండలాలను ప్రగతిపథంలో నడిపించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రతిఒక్కరికి అందేలా చూడాలన్నారు. తొలుత సమావేశంలో అదికారులు వారి వారి శాఖల ప్రగతిని సభలో చదివి వినిపించారు. మండలంలోని గండిపాళెం గ్రామంలో పంచాయతీ ఇచ్చిన తీర్మానం ప్రకారం పనులు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన పీఆర్ ఏఈపై మండల పరిషత్ ఉపాధ్యకుడు గుంటుపల్లి మాలకొండయ్య చౌదరి అగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా తీర్మానం ప్రకారం పనులు చేపట్టకుండా ఎందుకు జాప్యం చేశారంటూ మండిపడ్డారు. గతంలో రైతు భరోసా కేంద్రాల్లో ఎరువులు అందుబాటులో ఉండేవని, ప్రస్తుతం లేకపోవడంతో రైతు లు ఇబ్బందులు పడుతున్నారని పలువురు ప్రజాప్రతినిధులు సభ ముందు వాపోయారు. ఎరువుల దుకాణాల్లో రూ.270లు విక్రయించాల్సిన యూరియా బస్తాను వ్యాపారస్తులు రూ.350లకు విక్రయిస్తున్నారని తెలిపారు. మండలంలోని పలు జడ్పీ ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందని, గతంలో పలుమార్లు విన్నవించినా భర్తీకి చర్యలు చేపట్టిన దాఖలాల్లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఆనంతరం ఆమెను పలువురు సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మోడి రామాంజనేయులు, వైస్ ఎంపీపీ మట్ల శాంతి, ఎంపీడీవో అప్పాజీ, మాజీ సొసైటీ అధ్యకుడు మూలె వినయ్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# జలదంకి బీజేపీ మండలాధ్యక్షుడిగా ముడి కిషోర్ రెడ్డి



జలదంకి, మేజర్‌న్యూస్ : పని చేసే సామాన్య కార్యకర్తలకు కూడా పదవులు వర్తిస్తాయని అది భారతీయ జనతా పార్టీలోనే సాధ్యమవుతుందని మరోసారి నిరూపణ అయింది. గత పది సంవత్సరాలుగా జలదంకి మండల భారతీయ జనతా పార్టీలో కార్యకర్త నుంచి పలు బాధ్యతలలో పని చేసిన జలదంకి గ్రామ నివాసి భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడిగా ముడి కిషోర్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, జిల్లా బిజెపి ఎన్నికల సహా కన్వీనర్ అంచిపాకు కమల, మండల ఎన్నికల అధికారి పాలగొల్లు నారాయణరెడ్డి ముడి కిషోర్‌రెడ్డిని మండల అధ్యక్షుడిగా ధ్రువీకరిస్తూ కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు చల్లా హనుమారెడ్డి, జిల్లా కార్యదర్శి మారెళ్ళ బ్రహ్మారెడ్డి, సీనియర్ నాయకులు బండారు తిరుపతిరెడ్డి సమక్షంలో ధ్రువీకరణ పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ముడి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ.. నా కష్టాన్ని గుర్తించి నా మీద నమ్మకంతో జలదంకి మండల బిజెపి పెద్దలు నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకొని మండల అధ్యక్షుడుగా నియమించినందుకు చాలా సంతోషంగా ఉందని, పార్టీ అభివృద్ధికి పూర్తిస్థాయిలో కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా సహకరించిన ప్రతి కార్యకర్తకు ధన్యవాదాలు తెలిపారు. జలదంకి మండల ప్రముఖ్‌గా రామాల కృష్ణారెడ్డిని నియమించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువ మోర్చా ఉపాధ్యక్షులు వడ్డే శ్రీనాథ్ రెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు పరుసు మధు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి వంటేరు రాకేష్, బీసీ సెల్ అధ్యక్షులు పచ్చారి రంగయ్య, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు బలబద్ర ప్రభాకర్, చీదర్ల మల్లికార్జున, యువ మోర్చా మండల అధ్యక్షుడు పెద్దిరెడ్డి సాయి, యువ నాయకులు సన్నికంటి తరుణ్ కుమార్, జిలుమూడి నరేంద్ర, ఆతిన చైతన్య యాదవ్, కమతం బాలకోటయ్య యాదవ్, కుట్టు బోయిన ప్రవీణ్ కుమార్ యాదవ్, కామేపల్లి మణికంఠ, భీమవరపు మహేష్, శనివరపు ప్రవీణ్ కుమార్, గణాది మహేష్, గంగపట్ల మహేంద్ర, ఆలేటి సాయి, పచారి విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులో.. నీటి సంఘం అధ్యక్షులు తల్లపునేని




కావలి, మేజర్‌న్యూస్ : రిసర్వేలో భాగంగా గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకలను సరి చేసేందుకు నూతనంగా ఏర్పడిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సర్వేలో లోపాలను సరి చేసేందుకు డిసెంబర్ 6 నుండి జనవరి 8వ తేదీ వరకు రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో గ్రామ సభలో గ్రామ రెవెన్యూ సదస్సును రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నారు. శనివారం జరిగిన రెవెన్యూ సదస్సులో తెలుగుదేశం పార్టీ నీటి సంఘం అధ్యక్షులు తల్లపునేని మధుసూదన్ రావు పాల్గొని తిమ్మసముద్రంలో ఉన్న చెరువు సమస్య గురించి అధికారులకు వివరించారు చెరువు సుమారు 500 ఎకరాలకు నీరందిస్తుందని ప్రస్తుతం ఆ చెరువుని ఊరి గ్రామస్తులు ఆక్రమించుకొని అక్కడే పశువుల్ని కట్టేసి అనేకమైన కారణాలవల్ల ఆ చెరువు కట్ట బలహీనంగా ఉందని రాబోవు రోజుల్లో తుఫాన్ కానీ వరద నీరు ఎక్కువ వచ్చిన చెరువు కట్టకుండా ఉండే రైతులు అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఈ సమస్యను అధికారులు పరిష్కరించేందుకు చొరవ తీసుకోవాలని రెవెన్యూ సదస్సులో తెలిపారు. అధికారులు సత్వరంగా ఈ పనిని పూర్తి చేసి ఈ చెరువు కట్ట కింద ఉండే సుమారు 500 ఎకరాల ఆయ కట్టుకు, రైతులకు న్యాయం జరిగేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# బసినేనిపల్లి పంచాయతీని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తా

## పంచాయతీ ఇన్‌చార్జ్ బద్వేల్ రమణారెడ్డి




సీతారామపురం, మేజర్‌న్యూస్ : బసినేనిపల్లి పంచాయతీని అన్ని రకాలుగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని పోతానని బసినేనిపల్లి పంచాయతీ ఇన్‌చార్జ్ బద్వేల్ సుబ్బారెడ్డి తెలిపారు. శనివారం జరిగిన రైతు సదస్సు కార్యక్రమంలో ఆయన పాల్గొని తాసిల్దార్ కృష్ణారెడ్డితో కలిసి రెవెన్యూ సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో సీజేఎస్ భూముల పట్టాదారు పేర్లు సరిగా లేవని, ఒకరి భూమి మరొకరిపై ఇలా తప్పుడు తడకలుగా ఉన్నాయని వీటిని వెంటనే పరిష్కరించాలని తెలిపారు. గ్రామంలో మరిఓట్ల రిజర్వాయర్ కాలువల నిర్మాణం, రిజర్వాయర్ ఆధునికరణ, లాంటి అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే కాకర్ల సురేష్ దృష్టికి తీసుకుని పోయానని వీటిని త్వరలో పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారని తెలిపారు. యువతకు ఉపాధి నైపుణ్యాన్ని అందించే ఐటీఐ ప్రభుత్వ కాలేజీ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకి విన్నవించానని తెలిపారు. బసినేనిపల్లి పంచాయతీ ఉదయగిరి సరిహద్దు, వరికుంటపాడు సరిహద్దు గ్రామాలకు మధ్యలో ఉంటుందని, ఈ ప్రాంతంలో ఏదైనా ప్రభుత్వ కాలేజీలు ఏర్పడినట్లయితే మూడు మండలాలకు అందుబాటులో ఉంటుందని తెలియజేయడం జరిగిందని తెలిపారు. దీనిపై ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సానుకూలంగా స్పందించారని, సీతారాంపురం మండలంలో ఎటువంటి ప్రభుత్వ కాలేజ్ మంజూరైన మొదట బస్సునేనిపల్లి పంచాయతీలోనే ఏర్పాటు చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. గ్రామ పరిధిలో త్వరలో ఏర్పాటయ్యే జాతీయ రహదారి టోల్ ప్లాజా లో సైతం స్థానికులకే ఉద్యోగ అవకాశాలు ఉండేలా చర్యలు చేపడతామని, ఈ విషయాన్ని ఎమ్మెల్యే గారికి చెప్పడం జరిగిందని తెలిపారు. మరో ఆరు నెలల్లో పంచాయతీ పరిధిలోని అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డులు, ఇల్లు లేని వారికి కొత్త కాలనీలు అందించి, రాజకీయాలకు అతీతంగా పంచాయతీ ప్రజలకు సుపరిపాలన అందిస్తామని తెలిపారు.

# నిర్ణీత గడువులో సమస్యలు పరిష్కారం



ఉదయగిరి, మేజర్‌న్యూస్ : మండలంలోని గుడినరవ గ్రామంలో శనివారం తహసీల్దారు సుభద్రఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై ప్రజలు, రైతులు వినతులు సమర్పించారు. ప్రజలు అందజేసిన ఆర్జీలకు త్వరితగతిన పరిష్కార మార్గం చూపుతామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ సురేంద్ర, విఆర్వో రాజేష్ సర్వే యర్ రమేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బలిజల ఆత్మగౌరవసభను జయప్రదం చేయాలి

## రాయలసీమబలిజమహాసభ రాష్ట్ర అధ్యక్షుడు

ఆత్మకూరు, మేజర్‌న్యూస్ : కాపునాడు పూర్వ చైర్మెన్ దివంగత మిరియాల వెంకట్రావు 85వ జయంతి, విజయవాడ పూర్వ శాసనసభ్యులు దివంగత వంగవీటి మోహన్‌రంగారావు 36వ వర్ధంతి కార్యక్రమాలను పురస్కరించుకొని ఈనెల 29వ తేదీ ఆదివారం నెల్లూరులో జరుగనున్న బలిజల ఆత్మగౌరవసభకు జిల్లా వ్యాప్తంగా అధికంగా తరివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రాయలసీమబలిజమహాసభ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు వెలిశెట్టి శ్రీహరిరాయల్ కోరారు. 29వతేదీ ఉదయం 10గంటలకు నెల్లూరులోని ఇరుకళల పరమేశ్వరి దేవస్థానం సమీపంలోని కాపు(బలిజ) భవన్‌లో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రత్యేక అతిథులుగా రాష్ట్ర పురపాలక శాఖామాత్యులు డాక్టర్ పొంగూరు నారాయణ-రమాదేవి దంపతులు, తిరుపతి శాసనసభ్యులు ఆరని శ్రీనివాసులు (జనసేన), ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ, శాసనమండలి సభ్యులు సి.రామచంద్రయ్య, రాష్ట్ర కాపు కార్పోరేషన్ చైర్మెన్ కొత్తపల్లి సుబ్బరాయుడు, విజయవాడ మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాబాబు, గౌరవ అతిథులుగా చిత్తూరు మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్, చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్, బిజెపి రాష్ట్ర ప్రధానకార్యదర్శి, శ్రీకాళహస్తి దేవస్థానం మాజీ చైర్మెన్ కోలా ఆనంద్, జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు పసుపులేటి హరిప్రసాద్, విక్రమసింహపురి యూనివర్శిటీ ఇన్‌చార్జ్ వైస్‌ఛాన్సిలర్ ప్రొఫెసర్ ఎస్.విజయభాస్కర్, ఏపియుఎఫ్ఐడిసి డైరెక్టర్ ఊకా విజయకుమార్, ఆరుజిల్లాల కాపుసంఘ నాయకులు హాజరవుతారని శ్రీహరిరాయల్ పేర్కొన్నారు. సభానంతరం విందు కార్యక్రమం కూడా ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. జిల్లాలోని కాపు సోదరులంతా కుటుంబ సమేతంగా ఈ కార్యక్రమానికి హాజరుకావాలని శ్రీహరిరాయల్ కోరారు.

# పాఠశాలలో హ్యాండ్ రైటింగ్ స్కిల్స్‌పై అవగాహన



నెల్లూరు, మేజర్‌న్యూస్ : నెల్లూరులోని దర్గామిట్ట నగర పాలక సంస్థ ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం హ్యాండ్ రైటింగ్ స్కిల్స్ నేర్పించే కార్యక్రమాన్ని మండల విద్యా శాఖాధికారి బి.తిరుపాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ తిరుపాలు మాట్లాడుతూ.. ఈ శిక్షణా కార్యక్రమాన్ని చక్కగా సద్వినియోగం చేసుకుని హ్యాండ్ రైటింగ్‌ని మెరుగుపరుచుకోవాలన్నారు. మండల స్థాయిలో హ్యాండ్ రైటింగ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేయడానికి ఏర్పాట్లు చేస్తున్నాం అన్నారు. విశ్రాంత సోషల్ వెల్ఫేర్ అధికారి కాశీం కూడా పాల్గొని విద్యార్థులు మంచి రాత నేర్చుకోవాల్సిన ఆవశ్యకతను వివరించడం జరిగింది. ఉసిడ మాస్టర్ కట్టా సురేష్ విద్యార్థులకు అవసరమైన మెళకువలు నేర్పారు. విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని ప్రముఖ సంఘ సేవకులు భాను ప్రసాద్ గారు సమకూర్చారు. ఏపీ రాష్ట్ర ఫైర్ డైరెక్టర్ మురళీ మోహన్ గారి జన్మదినోత్సవ సందర్భంగా ఆయన మిత్ర బృందం విద్యార్థులకు అల్పాహారం అందించారు. ఈ కార్యక్రమంలో వంద మందికి పైగా విద్యార్థులు తమ రాత నైపుణ్యంను మెరుగుపరుచుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కొమ్మల కృష్ణయ్య, ఉపాధ్యాయులు బషీర్, రఘు రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం రైతుల పక్షం : ఎమ్మెల్యే ఇంటూరి

## ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు





**కందుకూరు, మేజర్‌న్యూస్ :** కందుకూరు మండలం పలుకూరు, జిల్లెల మూడి గ్రామాల్లో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా రైతులు కొండూరి సుస్మిత, షేక్ మస్తానమ్మ నిర్మించుకున్న నూతన మినీ గోకులం షెడ్లను శనివారం ఉదయం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. ముందుగా గ్రామంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తమ గ్రామానికి విచ్చేసిన యువ శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుని గుర్రంపై ఊరేగిస్తూ గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చాక పాడి రైతుల సంక్షేమ అభివృద్ధి చర్యల్లో భాగంగా మినీ గోకులం షెడ్లను నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కానీ గత వైసీపీ ప్రభుత్వంలో గోకులం షెడ్లను పూర్తిగా విస్మరించిందని, పాడి పరిశ్రమ రైతులకు తీవ్ర అన్యాయం చేసిందని విమర్శించారు. ప్రస్తుతం మరల కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పాడి పరిశ్రమ రైతులకు పూర్వవైభవం తెచ్చేందుకు అడుగుల వేస్తుందని తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, యువ నాయకులు నారా లోకేష్ సహకారంతో ప్రభుత్వం చేపట్టిన మిని గోకుల పథకం రైతులకు సహాయం చేయడంలో ప్రధాన పాత్ర పోషిస్తుందని, గ్రామీణ ప్రాంతాల్లో పశుపోషణ అభివృద్ధికి గట్టి బలం లభిస్తుందని ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యలు పశువులు పెంపకం రంగాన్ని మరింత ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. కందుకూరు నియోజకవర్గంలో మొదటి దశలో 89షెడ్లు మంజూరయ్యాయని, కందుకూరు మండలంలో 18, గుడ్లూరు మండలంలో 21 ఉలవపాడు మండలంలో 29, వలేటివారిపాలెం మండలంలో 21 మంజూరయ్యాయని ఎమ్మెల్యే తెలిపారు. గోకులం పథకం కింద షెడ్లు నిర్మించే పశువుల పెంపకం దారులకు 90 శాతం సబ్సిడీతో గొర్రెలు, మేకలు, కోళ్ల పెంపకం దారులకు 70శాతం చొప్పున ప్రభుత్వం రాయితీలు కల్పిస్తూ చిన్న సన్నకారు రైతులను కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు గ్రామంలో మౌలిక వసతుల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సమస్యలు పరిష్కరించాలని అక్కడ ఉన్న అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి రత్నజ్యోతి, అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జె.బాబురావు, మండల పార్టీ అధ్యక్షుడు నార్నె రోశయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు బొద్దులూరి కొండలరావు, పార్టీ నాయకులు యడ్లపల్లి వెంకట నరసింహం, బోయపాటి రమేష్, బెజవాడ శ్రీను, రావెళ్ల వెంకటేశ్వర్లు, ముప్పాల శ్రీనివాసులు, ఈదర సుధాకర్, అన్ని గ్రామ పార్టీ నాయకులు కూటమి నేతలు, అధికారులు పాల్గొన్నారు.

# సీపీఎం మహాసభలు జయప్రదం చేయండి



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఫిబ్రవరి 1,2,3 తేదీలలో నెల్లూరులో జరగబోతున్న సీపీఎం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 27వ మహాసభలను ప్రజలందరూ భాగస్వాములై జయప్రదం చేయాలని సీపీఎం నెల్లూరు నగర కమిటీ విజ్ఞప్తి చేసింది. దీనిలో భాగంగా శనివారం ఉదయం నెల్లూరు సిటీ స్థానిక ఆత్మకూరు బస్టాండ్ సెంటర్లో సిపిఎం నెల్లూరు నగర నాయకత్వం, కార్మికులు, సభ్యులు విస్తృతంగా కరపత్రాల పంపిణీ చేశారు. కార్మికులు చిరు వ్యాపారాల వద్ద మహాసభలు జయప్రదం చేయుటకే విరాళాలు సేకరించారు. ప్రజల కోసం నిరంతరం పోరాడే సిపిఎం మహాసభలను జయప్రదం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారిని అర్థించారు. ఈ సందర్భంగా సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, నగర కార్యదర్శి వర్గసభ్యులు జి.నాగేశ్వరరావు, షేక్.మస్తాన్ బి,ఆటో కార్మిక సంఘం నగర కార్యదర్శి మురళి మాట్లాడాతూ.. ఉద్యమాల పురిటి గడ్డ సింహపురిపై సిపిఎం రాష్ట్ర 27వ మహాసభలను నిర్వహిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో రాష్ట్రంలో సిపిఎం చేపట్టబోతున్న ప్రజా ఉద్యమాలు, పోరాటాలకు సింహపురి గడ్డపై నుండి రూపకల్పన సీపీఎం చేయబోతున్నదని అన్నారు. మహిళలపై జరుగు అత్యాచారాలు అఘాయిత్యాలకు వ్యతిరేకంగా పోరాడుతున్నదని అన్నారు. దళితులు గిరిజనులు మైనారిటీలు అండగా సిపిఎం నిలిచినదని అన్నారు. రాబోయే కాలంలో మరింత ప్రజా ఉద్యమాలను పోరాటాలను ముందుకు తీసుకెళ్లే దానిలో భాగంగా మహాసభలు నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రజలందరూ మహాసభలలో భాగస్వాములై జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# సీజనల్ వ్యాధులపై గ్రామస్తులకు అవగాహన..

**పొదలకూరు, మేజర్‌న్యూస్ :**
మండలంలోని మహమ్మదాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో తాటిపర్తి గ్రామం నందు వైద్య అధికారి డాక్టర్ వి.నరసింహారావు ఆధ్వర్యంలో శనివారం ఫీవర్ సర్వే, లార్వా సర్వే జరిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధులపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. తదుపరి తాటిపర్తి లోని మెట్ట ఎంపీపీ స్కూల్ ని సందర్శించి పిల్లలకు స్కానింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనియన్ ఆఫీసర్ ఎన్ ఆంజనేయ వర్మ, ఎంపీహెచ్ఈఓ టి.రవికుమార్, హెల్త్ సూపర్వైజర్ కే.శ్రీనివాసులు, ఆరోగ్య సహాయకులు పెంచలయ్య, సుశీల, కవిత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## నిర్మాణాలను పరిశీలించిన దేవాదాయ శాఖ డీఈ



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు దర్గామిట్టలో వేంచేసియున్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు నూతన ధ్వజస్తంభము ఏర్పాట్లు, నవగ్రహ మండపం మార్చుట, అన్నదాన భవన నిర్మాణ ఏర్పాట్లు విషయమై శనివారం సి.హెచ్ శ్రీనివాసరావు డిప్యూటీ ఇంజనీర్ దేవాదాయ శాఖ గుంటూరు వారు దేవస్థానంకు వచ్చి నవగ్రహ మండపం, అన్నదాన భవనం, నూతన ధ్వజస్తంభంను పరిశీలించి ప్లానింగ్, ఎస్టిమేట్స్ వేయడం జరిగిందని దేవస్థాన ఈవో తెలిపారు. అనంతరం పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ, సహాయ కమిషనర్– కార్య నిర్వహణాధికారి కోవూరు జనార్దన్ రెడ్డి, పి.సురేంద్ర, స్థపతి, ఏ.మురళి అసిస్టెంట్ ఇంజనీర్, ఆలయ ప్రధాన అర్చకులు సి.ఎస్ రఘురామమూర్తి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చెరువు ఆక్రమణలను తొలగించాలి : తల్లపనేని




**జలదంకి, మేజర్‌న్యూస్ :** తిమ్మసముద్రం చెరువు లోతట్టు ప్రాంతం ఆక్రమణకు గురైందని వెంటనే ఆక్రమణ తొలగించి చెరువుకు సరిపడా నీరు అందేలా చూడాలని అధికారులను ఆ చెరువు నీటి తీరువా సంఘం అధ్యక్షుడు సీనియర్ టీడీపీ నేత తల్లపనేని మధుసూదన్ రావు కోరారు. శనివారం తిమ్మసముద్రంలో జరిగిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. తిమ్మసముద్రం చెరువు సుమారు 500 ఎకరాలు విస్తీర్ణం కలిగి ఉందని అయితే కొంతమంది లోతట్టు ప్రాంతాన్ని ఆక్రమించి సాగు చేయడంతో చెరువుకు సరిపడా నీరు రావడంలేదని అన్నారు. ఇరిగేషన్ అధికారులు వెంటనే స్పందించి ఆక్రమణ తొలగించాలన్నారు. చెరువు కట్ట కింద పశువులు కట్టి వేయడం, అక్కడే పేడ దిబ్బలు ఏర్పాటు చేసుకోవడంతో చెరువు కట్ట బలహీన పడిపోతుందని, అక్కడ కూడా ఆక్రమణ తొలగించాలని కోరారు. గ్రామస్తులు కూడా చెరువు అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని అధికారులకు సహకరించాలని కోరారు. ఉదయగిరి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో చెరువు అభివృద్ధి చెందేందుకు కృషి చేస్తానన్నారు. ఈ సదస్సులో ప్రజల నుంచి స్వీకరించిన వినతులను, సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని ఆయన కోరారు.

## జడ్పీ ఉన్నత బాలికల పాఠశాలను ఆకస్మిక తనిఖీ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలను నెల్లూరు జిల్లా పరిషత్ చైర్మన్ ఆనం అరుణమ్మ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి నులతో కలసి పాఠశాలలోని సదుపాయాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. పాఠశాలలో మౌలిక వసతులను కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతం పెంచాలని ప్రదానోపాధ్యాయులకు సూచించారు. రాబోవు ఎస్ఎస్‌సీ పరిక్షలలో పదవ తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని అందుకు ఉపాధ్యాయులు ప్రణాళికలు వేసుకొని విద్యార్థులను తీర్చి దిదాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మూలే పద్మజ ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలు రాజ్యాంగ విరుద్ధం

- అమిత్ షా రాజీనామా చేయాలి
- లౌకిక రాజ్యాంగాన్ని కాపాడాలి
- వామపక్షాల డిమాండ్
- 30న నెల్లూరు నగరంలో నిరసన ప్రదర్శన




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర హోం శాఖామంత్రి అమిత్ షా చేసిన వ్యాకలు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని వామపక్ష నాయకులు తెలిపారు. శనివారం నగరంలోని డాక్టర్ రామచంద్రరెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగాన్ని దేశంలో ఉన్న ప్రతి ఒక్కరూ గౌరవించాలని, రాజ్యాంగంపై గౌరవాన్ని మరింత పెంచే బాధ్యత ప్రస్తుత పాలకులపై ఉందన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై విచక్షణ కోల్పోయి హోం మంత్రి అమిత్ షా మాట్లాడడం సరైన పద్ధతి కాదు అని ప్రధాని వెంటనే అమిత్ షాను మంత్రి పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. అమిత్‌షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఈనెల 30వ తేదీ గాంధీ బొమ్మ నుంచి వీఆర్‌సి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ప్రదర్శన ర్యాలీ జరుగుతుందని ఇందులో ప్రజా సంఘాలు, అభ్యుదయ వాదులు, వామపక్ష వాదులు అందరూ పాల్గొని ర్యాలీని జయప్రదం చేయాలని కోరారు. సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మాట్లాడుతూ.. బిజెపి కేంద్రంలోకి మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగాన్ని కూడా లక్ష్యం చేసుకుని రాజ్యాంగాన్ని మార్చాలనే లక్ష్యంతో ప్రస్తుత ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అందులో భాగమే పార్లమెంట్లో అమిత్ షా చేసిన వ్యాఖ్యలను అన్నారు. రాజ్యాంగం పై గౌరవంతో 30వ తేదీ ప్రతి ఒక్కరు కూడా ర్యాలీలో పాల్గొని నిరసన వ్యక్తం చేయాలని తెలిపారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు రాంబాబు మాట్లాడుతూ.. హక్కులను హరించడంలో కేంద్ర ప్రభుత్వం ముందుండి పనిచేస్తుందన్నారు. ఇప్పటికే దేశంలో మైనారిటీలపై దాడులు చేస్తూ ఉందని ఇప్పుడు అమిత్ షా చేసిన వాక్యలు రాజ్యాంగంపై దాడేనని అన్నారు. ప్రతి ఒక్కరు రాజ్యాంగాన్ని గౌరవించాలని అందులో హక్కుల గురించి తెలుసుకోవాలన్నారు. 30వ తేదీ జరుగు ర్యాలీని జయప్రదం చేయాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, మంగళం పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు కత్తి శ్రీనివాసులు సిపిఐ జిల్లా నాయకులు షేక్ షాన్ వాజ్, రమణయ్య, పౌర హక్కుల సంఘం నాయకులు ఎల్లంకి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

### రైతులకు తాత్కాలిక కాలువ ద్వారా..

# నీరు అందించడం అభినందనీయం : భోగినేని



**సీతారామపురం, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన సీతారామపురం గ్రామ పరిధిలోని ఊర చెరువు దిగువ రైతులకు తాత్కాలిక కాలువ ద్వారా ఆయకట్టు నీరు అందించడం అభినంద నీయమని ఉదయగిరి నియోజక వర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ భోగినేని కాశీ రావు తెలిపారు. శనివారం ఊర చెరువు జనసేన పార్టీ చైర్మన్ నీలి రత్తయ్యతో కలిసి ఆయకట్టు తాత్కాలిక కాలువ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా భోగినేని కాశీ రావు మాట్లాడుతూ జనసేన పార్టీ తరఫున ఏ చిన్న పదవి వచ్చినా ఆ పదవికి వన్నె తీసుకొని రావాలని, అహర్నిశలు పార్టీ అందించిన పదవులను, ప్రజల కొరకు బాధ్యతాయుతంగా పనిచేయాలని తెలిపారు. జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా నీరు అందించే పంట కాలువ మరమ్మతులకు గురి కావడంతో చైర్మన్ గా గెలిచిన నీలి రత్తయ్య నేల రోజులకే రైతుల సమస్య తెలుసుకొని కాల్వపనులు చేపట్టినందుకు రత్తయను అభినందించారు. సుమారు మూడు సంవత్సరాల తర్వాత చెరువులోకి నీరు రావడం, తొలి కారు పంటకు నీరు ఎలా వస్తుంది అని చూస్తున్న రైతులకి, తాత్కాలిక కాలువ పనులు ద్వారా ఊరట లభించింది  తెలిపారు. ఏ నమ్మకంతో అయితే ఊర చెరువు చైర్మన్‌గా ఏకగ్రీవంగా జనసేన పార్టీకి అందించారో, ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తామని తెలిపారు. చెరువు అభివృద్ధికి ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌తో చర్చించి కాలువ పనులను సైతం శాశ్వత పరిష్కారం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గాంధీ, జగదీష్, శ్రీనివాసులు తెలుగుదేశం నాయకులు పెద్ద గౌస్, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

### యూరియా కొరతను నివారించేందుకు సొసైటీలలో..

# దుకాణాలలో విక్రయ రిజిస్టర్లు కఠినంగా అమలు చేయాలి

- బీజేపీ నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్
- నెల్లూరు జిల్లా జాయింట్ డైరెక్టర్ సత్యవాణికి విజ్ఞప్తి



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** ఒక నెల్లూరు జిల్లా మినహా రాష్ట్రంలో మరే జిల్లాలలోనూ వరి సాగు జరగడం లేదు. కేవలం నెల్లూరు జిల్లాలో మాత్రమే మొదటి పంటగా విస్తృతంగా రైతులు వరి సాగు చేస్తారు. రాష్ట్రంలో యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నప్పటికీ నెల్లూరు జిల్లాలో చిన్న సన్న కారు రైతులు యూరియా బయట వంద రూపాయలు అదనంగా 400 రూపాయలకు బ్లాక్ మార్కెట్లో కొనుగోలు చేస్తున్నారు. పలుకుబడి కలిగిన వారు పెద్ద మొత్తంలో యూరియా నిలవలను తీసుకెళ్లి నిల్వ ఉంచుకుంటున్నారు. సన్న చిన్న కారు రైతులు దగ్గర కొనుగోలు శక్తి తక్కువగా ఉంటుంది కాబట్టి బయట మార్కెట్లో అప్పుల ద్వారా యూరియా కొనుగోలు చేస్తున్నారు. చిన్న రైతుల ఆర్థిక బలహీనతను ఆసరాగా చేసుకొని బయట మార్కెట్లో 100 రూపాయలు అదనంగా విక్రయాలు జరుగుతున్నాయి. తప్పనిసరిగా విక్రయ రిజిస్టర్ లు నిర్వహించేలా వ్యవసాయ శాఖ కఠిన చర్యలు తీసుకోవాలని అప్పుడు మాత్రమే యూరియా చిన్న రైతులు అందుబాటులోకి వస్తుందని రమేష్ తన వినతిపత్రం వివరించారు. ఈ కార్యక్రమంలో నీలి శెట్టి లక్ష్మణరావు కంచర్ల నారాయణ యాదవ్, కల్లు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

### చెత్తనుండి సంపద తయారీ

# కేంద్రాలను పున:ప్రారంభించాలి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** గ్రామాల్లో చెత్తను సేకరించి డంపింగ్ యార్డులకు తరలించి అక్కడ చెత్తనుండి సంపద తయారీచేసేలా వర్మికంపోస్టు తయారిను పున:ప్రారంభించాలని ఆత్మకూరు ఎంపిడివో పి.ఐజాక్‌ప్రవీణ్ పేర్కొన్నారు. ఆయన శనివారం మండలంలోని కరటంపాడులో ఘన వ్యర్థపధార్థాల నిర్వహణ కేంద్రాన్ని పరిశీలించారు. రాష్ట్రప్రభుత్వం ఎస్‌డబ్ల్యుపిసి కేంద్రాలను సక్రమంగా నిర్వహించి చెత్తనుండి సంపద తయారుకేంద్రాలను రూపొందించాలన్న లక్ష్యంతో ఉందని ఎండివో ఐజాక్‌ప్రవీణ్ పేర్కొన్నారు. పంచాయతీల కార్యదర్శులు ఆయా కేంద్రాలను పరిశీలించి పున:ప్రారంభానికి తగిన ఏర్పాట్లు గావించాలని ఆయన సూచించారు. గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు కూడా గ్రామ పంచాయతీల 15వ ఆర్థికసంఘం నిధులనుండి టైడ్‌గ్రాంటు నిధులను ఉపయోగించి ఎస్‌డబ్ల్యుపిసి కేంద్రాలకు అవసరమైన మరమ్మత్తులు చేయించాలని, వినియోగంలోకి తెచ్చేలా సహకారమందించాలని ఎండివో కోరారు. ఇవోఆర్‌డి ఈ కేంద్రాల నిర్వహణకు పలు సూచనలు చేస్తూ గ్రీన్‌అంబాడిర్స్ తప్పనిసరిగా గ్రామాల్లో ట్రైసైకిళ్లు ఉపయోగించి చెత్తను సేకరించాలన్నారు. వర్మికంపోస్టు తయారికి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పూనుగుంట రేవతి, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## రథయాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో 9వ శ్రీశ్రీ గౌర నితాయ్ (కృష్ణ – బలరామ్) రథయాత్రను కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి శనివారం జెండా ఊపి ప్రారంభించారు. రథయాత్ర కావలి పట్టణంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పాల్గొన్నారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. రథయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యేకు ఇస్కాన్ సభ్యులు, భక్తులు ఘన స్వాగతం పలికారు. రథయాత్రలో పాల్గొన్న ఆయన రథంతోపాటు నడిచారు. పెద్ద ఎత్తున విచ్చేసిన ప్రజలకు అభివాదం చేసుకుంటూ ఎమ్మెల్యే రథయాత్రలో పాల్గొన్నారు. సృష్టిలోని జీవరాసులలో మనిషి ప్రత్యేకతను ఈ సందర్భంగా వివరించారు. మానవ జన్మ కల్పించిన దేవునికి కృతజ్ఞతలు తెలుపుకోవాలని, సాటివారికి సేవ చేయాలని కోరారు. హరే రామ, హరే కృష్ణ శ్లోకం గురించి వివరించి అందరినీ ఆకట్టుకున్నారు.

## స్టేషన్‌ను తనిఖీ చేసిన డీఎస్పీ వేణుగోపాల్

**చేజర్ల, మేజర్‌న్యూస్ :** వాసవిక  తనిఖీలలో భాగంగా చేజర్ల పోలీస్ స్టేషన్‌ను శనివారం డీస్పీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని గ్రామాలలో.. నాయుకులతో ప్రజలతో కలిసి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. మండలంలో జరిగిన పాత నేరాలు, దొంగతనాల గురించి, పాత నేరస్తులు వారి నడవడికలు గురించి, దొంగతన నేరాలు వాటి నియంత్రణ గురించి తెలుసుకున్నారు. రికార్డులు పరిశీలించారు. సచివాలయ మహిళ పోలీసులతో సమావేశమైనారు. ఈ సందర్భంగా సంగం సీఐ వేమారెడ్డి, ఎస్ఐ జె.తిరుమలరావుతో సమావేశమై సూచన సలహాలు ఇచ్చారు.



# మృతుల కుటుంబాలకు 'కంచి' ట్రస్ట్ ఆర్థికసాయం





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో ఇటీవల మృతిచెందిన ఆరు కుటుంబాలవారికి 10వేల రూపాయల వంతున 60వేల రూపాయలను శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి శనివారం అందజేశారు. నిత్యాన్నదాతగా, అనేక సామాజికసేవా కార్యక్రమాల ప్రదాతగా ఉన్న పరమేశ్వరరెడ్డి ఆత్మకూరులోని జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో రెండేళ్ళక్రితం నిత్యాన్నదానాన్ని ప్రారంభించి అందుకుగాను దాదాపు 65లక్షల రూపాయలతో అధునాతన భవనాన్ని కూడా నిర్మించి రోజుకు ఆరేడు వందలమందికి అన్నదానం అన్ని రకాల కూరలతో అత్యంత రుచికరంగా అందిస్తున్నారు. దాంతోపాటు ఆత్మకూరు పట్టణ వాసుల ప్రయోజనార్ధం ఒక శవయాత్రారధాన్ని తమ ట్రస్ట్ ద్వారా ఏర్పాటు చేశారు. ఐదు శవశీతల పేటికలను కూడా తమ ట్రస్ట్ ద్వారా సమకూర్చారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో ఎవరు మృతిచెందినా ఆ కుటుంబానికి మట్టిఖర్చులకోసం తమవంతుగా ట్రస్ట్ ద్వారా 10వేల రూపాయల వంతున ఆర్థికసాయమందిస్తున్నారు. టెన్త్‌లో ప్రతిభచూపి అధికమార్కులు సాధించిన విద్యార్థులకు 20వేలు, 15వేలు, 10వేల రూపాయల వంతున ప్రోత్సాహక నగదుపారితోషికాలను అందజేస్తున్నారు. ఉత్తమ ఉపాధ్యాయులను గౌరవిస్తూ వారిని సన్మానిస్తున్నారు. నిత్యం వేలాదిమంది ప్రయాణీకులు వేచి ఉండే ఆత్మకూరులోని మున్సిపల్ బస్టాండు, నెల్లూరుపాళెం కూడలివద్ద త్రాగునీరు లేక అందరూ అలమటిస్తుండగా గమనించిన కంచి పరమేశ్వరరెడ్డి సత్వరమే స్పందించి నిత్యంత వేలాదిమంది ప్రయాణీకులకు శీతలత్రాగునీటిని అందిస్తున్నారు. ఆత్మకూరులో ఇటీవల మృతిచెందిన 3వ వార్డుకు చెందిన కొండిపోగు శ్రీనివాసులు, 14వవార్డుకు చెందిన షేక్ షాహిదా, 16వవార్డుకు చెందిన షేక్ ఖాజిమ్‌పీగ, షేక్ ఖాదర్‌బాషా, 22వ వార్డుకు చెందిన దివానం ప్రసాద్, 23వవార్డుకు చెందిన యెండేటి గోపాలయ్యల కుటుంబాలను పరమేశ్వరరెడ్డి పరామర్శించి ఆయా కుటుంబాలకు 10వేల రూపాయల వంతున 60వేల రూపాయలను అందజేశారు. ఆయా కుటుంబాలకు తాను అండగా ఉంటానని కూడా ఆయన భరోసా ఇచ్చారు. మృతిచెందిన అనేక పేదకుటుంబాల వారికి కంచి అందజేస్తున్న ఆర్థికసాయం ఎంతో వెసులుబాటుగా ఉంది. ఆయన దయార్థ్ర హదయానికి అందరూ శతకోటి వందనాలు తెలుపుతున్నారు. ఇన్ని రకాలుగా సామాజికసేవలందిస్తున్న కంచి సేవలను సర్వత్రా కొనియాడుతూ ఆయనకు దైవబలం పెరగాలని, ఇంకా ఎన్నోరకాల సేవలు అందించాలని అందరూ ఆకాంక్షిస్తున్నారు. శుక్రవారం సాయమందుకున్న మృతుల కుటుంబాలవారు పరమేశ్వరరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు మల్లవరపు జయేంద్రప్రసాద్‌రెడ్డి, అచ్చోలు నారశింహారెడ్డిలు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు విద్యుత్‌శాఖలో 4వవంతు సిబ్బంది కొరత

● ప్రభుత్వ బకాయిలు రూ.50కోట్లు ● ప్రైవేటు బకాయిలు రూ.9.3కోట్లు ● పట్టించుకోని ప్రభుత్వాలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు విద్యుత్ శాఖ డివిజన్‌లో నాలుగవవంతు సిబ్బంది లేకుండా ఏళ్ళతరబడి కాలం గడిచిపోతుండగా ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకొనకుండా అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ డివిజన్‌లో ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాలున్నాయి. ఈఈ, డీఈలు ఉండగా మిగతా క్యాడర్లలో మొత్తం 321 మందికి గాను 237 మంది పనిచేస్తుండగా ఖాళీలున్నాయి. ఈఖాళీలు ఈనాటివి కావు, దాదాపు దశాబ్దకాలంగా ఉన్నట్లుగా పరిశాలనలో వెల్లడవుతుంది. ఈరెండు నియోజకవర్గాల్లో విద్యుత్‌శాఖాపరంగా 9 సెక్షన్లున్నాయి. మొత్తం 11మంది ఏయిలకు గాను కేవలం ముగ్గురే పనిచేస్తుండగా 8ఖాళీలున్నాయి. ఐదుమంది జేఏవో పోస్టులకుగాను ఒక్కరు పనిచేస్తుండగా నాలుగు ఖాళీలున్నాయి. ఒక సీనియర్ అసిస్టెంట్, 7 జూనియర్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉన్నా యి. ఏఎల్ఎం పోస్టులు 38కుగాను 17మంది పనిచేస్తుండగా 21ఖాళీలున్నాయి. జెఎల్ఎం పోస్టులు 61కు గాను 23మంది పనిచేస్తుండగా 38ఖాళీలున్నాయి. గ్రేడ్2 జెఎల్ఎం పోస్టులు 84కాగా 79మంది పనిచేస్తుండగా ఐదు ఖాళీలున్నాయి. ప్రజలకు అత్యంత నిత్యావసరమైన విద్యుత్ శాఖలో ఇంతమంది ఉద్యోగాల ఖాళీలుం డగా అందరికి సక్రమంగా సేవలందించడం సాధ్యమా అనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది, అధికారులు సరే ఉన్నవారితోనే ఏదో కాలం గడిపేస్తున్నారు. కానీ సమృద్ధిగా దామాషాప్రకారం ఉద్యోగులు లేకుండా ఏళ్ళతరబడి ఖాళీలు పెట్టుకొని ఇంతటి ప్రాధాన్యతాశాఖలో ఒక్క ఆత్మకూరు డివిజన్‌లోనే ఇన్ని ఖాళీలున్నా ప్రభుత్వాలు ఎందుకు పట్టించుకోవడం లేదో అని పలువురు చర్చించుకుంటున్నారు. మరి ఏమైనా స్పందిస్తారేమో చూడాల్సి ఉంది.

### బకాయిలు రూ.50.33కోట్లు

ఆత్మకూరు విద్యుత్‌శాఖ డివిజన్ పరిధిలో విద్యుత్ బకాయిలు 50.33కోట్ల రూపా యలు పేరుకుపోయి ఉన్నాయి. సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించకుంటే అభివృద్ధి పనులు కుంటుపడతాయన్నది అందరికీ తెల్సిందే. మొత్తం రూ.50.33 కోట్ల రూపాయలు బకా యిలు కాగా ప్రభుత్వపరంగానే రూ.40.9కోట్ల రూపాయలు బకాయిలున్నాయని అధికారులు చెబుతున్నారు. అధికంగా పంచాయతీల, మున్సి పాలిటీల త్రాగునీటి పథకాలు, వీధిదీపాలతో అధిక మొత్తంలో బకాయిలు పేరుకుపో యాయయని, రూ.49.9కోట్ల రూపాయల బకాయిలుండగా ఇటీవల 9కోట్లు వసూలయ్యాయని అధికారులు పేర్కొన్నారు. ఇక ఇంతపెద్దమొత్తం ఎప్పటికి వసూలు అవుతుందో ఎవరూ చెప్పలేని పరిస్థితి. ప్రభుత్వమే పంచాయతీల త్రాగునీటిపథకాలు, వీధిదీపాలకు విద్యుత్ బిల్లులు చెల్లించేలా నిర్ణయం తీసుకోవాలని పలువురు ప్రజాప్రతినిధులు అభిప్రాయపడుతున్నారు. అధికంగా గ్రామీణప్రాంత చిన్న పంచాయతీలకు సాధారణ నిధులు తక్కువగా ఉంటాయని, ప్రభుత్వం ఈవిషయం ఆలోచించాలని, కూడా కోరుతున్నారు. ప్రవేటు వినియోగదారులకైతే నిర్ణీతగడువులోగా విద్యుత్‌బిల్లులు చెల్లించకుంటే విద్యుత్‌సరఫరా నిలిపివేస్తుంటారు. మరి అలాంటపుడు ఇంకా రూ.9.3కోట్ల రూపాయల బకాయిలు ఆశ్చర్యకరంగా కన్పిస్తోంది, ఏదేమైనా ప్రభుత్వం పంచాయతీల విద్యుత్ బకాయిలు చెల్లించేలా నిర్ణయం తీసుకోవాలనేది పలువురి అభిప్రాయంగా ఉంది.

# 49ఎకరాల ఇనాం భూములపై రాష్ట్ర ప్రభుత్వం విచారణ చేయాలి

### ఎమ్మెల్యే సోమిరెడ్డికి గ్రామస్తులు ఫిర్యాదు

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని నారికేల్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఇనాం భూములైన 49 ఎకరాలపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విచారణ చేయాలని ఈ భూముల్లో దాగివున్న అవినీతి, అక్రమాలు వెలికి తీయాలని దమ్మాయిపాలెం గ్రామానికి చెందిన రమేష్, అమృత్ అనే యువకులు రాష్ట్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు శుక్రవారం తాళ్లపూడి గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సు కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. సర్వేనెంబర్ 252, 261లో పేదల భూములు ఉన్నాయని గతంలో పనిచేసిన రెవిన్యూ శాఖ అధికారులు రికార్డులు ఇష్టానుసారంగా మార్చేసి భూస్వాములకు ఇచ్చారని ఎమ్మెల్యే కి తెలియజేశారు. దీంతో వెంటనే ఎమ్మెల్యే స్పందించారు. తప్పనిసరిగా విచారణ జరిపిస్తామన్నారు. ఈ భూములను చంద్రశేఖర్‌రెడ్డి, విజయ భాస్కర్‌రెడ్డి, వెంకటరామిరెడ్డిలు అనుభవిస్తున్నారని గ్రామస్తులు ఎమ్మెల్యేకు తెలియజేశారు.

### సొంత నిధులు రూ.1.50 కోట్లతో

# తరగతి గదులు నిర్మిస్తా

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** తమ స్వగ్రామమైన గండిపాళెంలో ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరి కూలే దశలో ఉందని, ప్రభుత్వం అనుమతిస్తే తమ తల్లిదండ్ర ల పేర్ల మీద రూ.1.50 కోట్ల సొంత నిధులతో తరగతి గదులు నిర్మించి ఇస్తానని శనివారం ఉదయగిరికి వచ్చిన జడ్పీ చైర్పర్సన్ అనం అరుణమ్మకు మండల పరిషత్ ఉపాధ్యక్షుడు గుంటుపల్లి మాలకొండయ్యచౌదరి విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాల దుస్థితిని చూసి గత ప్రభుత్వంలో సైతం తాను అధికారులకు ఈ విషయాన్ని విన్నవించినా ఎవరూ పట్టించుకోలేదన్నారు. ప్రస్తుతం తరగతి గదులు పూర్తిగా దెబ్బతినడంతో పాఠశాలను సైతం అద్దె భవనంలో నిర్వహిస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి అనుమతులు మంజూరు చేస్తే తరగతి గదుల నిర్మించేందుకు తాను సిద్ధంగా ఉన్నానన్నారు. స్పందించిన ఆమె ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించేలా చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పాముల రమణయ్య పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### ఇరిగేషన్ ఈఈని కలిసిన సాగునీటిసంఘ ప్రతినిధులు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో ఇటీవల జరిగిన సాగునీటి సంఘ ఎన్నికల్లో విజయం సాధించిన చైర్మెన్, ఇతర ప్రతినిధులు, తెలుగుదేశం నాయకులు శనివారం స్థానిక ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రావూరు వెంకటేశ్వర్లును మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువ, పుష్పగుచ్ఛంలతో సన్మానించారు. స్తానిక శాసనసభ్యులు, రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాలతో ఆత్మకూరు చెరువు అభివృద్ధికి సమిష్టిగా కృషిచేద్దామని సాగునీటిసంఘ చైర్మెన్ మాదాల మస్తాన్‌నాయుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మస్తాన్‌నాయుడు, వైస్‌చైర్మన్ దేగా పెంచలరెడ్డి, టిసి సభ్యులు చిట్టమూరు వెంకురెడ్డి, గున్నం నారశింహారెడ్డి, లక్ష్మిశెట్టి సుమలతలను కూడా సన్మానించారు. ఆత్మకూరు చెరువు ఆయకట్టు, నీటిపారుదల సామర్థ్యం, తదితర అంశాలను వారు ఈఈ వెంకటేశ్వర్లునడిగి తెలుసుకున్నారు. రెండవ పంటకు కూడా సాగునీరందించేలా ప్రణాళికలు సిద్దం చేయించాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, మండల టిడిపి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుంకర పెంచలచౌదరి, కేతా విజయభాస్కరరెడ్డి, తెలుగుయువత జిల్లా నాయకుడు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, టిడిపి నాయకులు చిట్టమూరు వెంకటేశ్వర్లురెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ దగ్గుమాటి శివకోటారెడ్డి, లక్ష్మిశెట్టి మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు దుప్పట్లు పంపిణీ



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం ముంగమూరు భవాని ఎడ్యుకేషనల్ సొసైటి స్వచ్ఛంద సేవాసంస్థ అధినేత డాక్టర్ కట్టిపల్లి సింహాద్రిరావు భవానిల వివాహవార్సికోత్సవం సందర్భంగా డిసెంబరు 28 తెల్లవారు జామున కావలి పట్టణంలోని రోడ్ల మీద నిద్రిస్తున్న నిరుపేద లకు రైల్వేస్టేషన్, బస్టాండు ల వద్ద చలికి వణుకుతూ పడుకొని ఉన్నవారిని గుర్తించి వారికి దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సింహాద్రి భవానిలు మాట్లాడుతూ.. తమ 25వ సంవత్సర వివాహ వార్సికోత్సవం సందర్భంగా రోడ్ మీద చలికి వణుకుతూ ఉన్న వారికి దుప్పట్లు ఇచ్చి వారి దీవెనలు తీసుకున్నామని గత 25 సంవత్సరాలుగా ఆదరణ కేంద్రం ద్వారా ఎంతో మంది అనాథలకు సేవలందించామని మాకు ఇటువంటి అవకాశం కల్పించిన అందరికి ధన్యవాదములు తెలిపారు.

# సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి ఛాలెంజ్

● విద్యుత్‌పై పోరుబాట సక్సెస్ ● మాజీ మంత్రి కాకాణి వెల్లడి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** విద్యుత్ చార్జీలకు పెంపునకు వ్యతిరేకంగా వైసీపీ చేపట్టిన ఆందోళన విజయవంతం అయిందని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి వెల్లడించారు. శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో పోరుబాట సక్సెస్ అవ్వడానికి సహకరించిన నేతలు, ఇంచార్జులకు ధన్యవాదాలు తెలిపారు. పోలీసులు నిర్బంధాలు, అధికారులు అత్యుత్సాహాలను ఎదుర్కొని విజయవంతం చేశామన్నారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డికి ఛాలెంజ్.. తాను అవినీతి అక్రమాలకు పాల్పడలేదని కాణిపాకంలో ప్రమాణం చేసే దమ్ము సోమిరెడ్డికి ఉందాని ప్రశ్నించారు. కాణిపాకం వద్ద ప్రమాణం చేయ్యమని రెండు వారాలు క్రితం సోమిరెడ్డికి ఛాలెంజ్ చేశానని ఇంతవరకు స్పందించలేదన్నారు. అరబిందో వాళ్ళకి ఫోన్ చేసి 5కోట్లు అడిగాడు, వెంచర్లు వేసిన వారి దగ్గర డబ్బులు డిమాండ్ చేశాడు విజిలెన్స్ విచారణ పేరుతో ఇరిగేషన్ అధికారులు నుంచి డబ్బులు వసూల్ చేశారని ఆరోపించారు. తాను అవినీతికి పాల్పడలేదని ఇప్పటికైనా కాణిపాకం వద్ద ప్రమాణం చేయాలని డిమాండ్ చేశారు. సోమిరెడ్డి వాట్సాప్ కాల్ లిస్ట్ బయట పెడితే అన్నీ విషయాలు బయటపడతాయ్ అన్నారు. కాణిపాకంలో ప్రమాణం చెయ్యమని చంద్రబాబైనా సోమిరెడ్డికి చెప్పాలన్నారు. సీఎం దగ్గర అపాయింట్మెంట్ కావాలని ఓ ప్రముఖుడు అడిగితే గోల్డ్ ఆఫర్ చేశారని ఆరోపించారు. ఉద్యోగుల బదిలీలు, మట్టి ఇసుక, ఇరిగేషన్ పనులు వంటి వాటిల్లో సోమిరెడ్డి ఎన్నో అక్రమాలు చేశారని విమర్శించారు.

# త్వరితగతిన పక్కాగృహాల నిర్మాణాలు పూర్తి చేయాలి : పీడీ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** లబ్ధిదారులు త్వరితగతిన పక్కాగృహ నిర్మాణాలు పూర్తి చేయాలని గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ వేణుగోపాల్ పేర్కొన్నారు. శ నివారం మండలంలోని కొండాయపాళెం పంచాయతీ గంగిరెడ్డిపల్లి గ్రామం వద్ద ఏర్పాటు చేసిన లేఅవుట్ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి మెటీరియల్ సిద్ధంగా ఉందని, బిల్లు పెట్టిన వారం రోజుల్లోనే నగదు వారి ఖాతాల్లో జమవుతుందన్నారు. కావున లబ్ధిదారులు 2025 మార్చి నాటికి తమ పక్కాగృహ నిర్మాణాలను పూర్తి చేసుకోవాలన్నారు. జిల్లాలో పక్కాగృహాల నిర్మాణాలపై విజిలెన్స్ విచారణ పూర్తయి అధికారులు నివేదిక అందజేశారన్నారు. ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధుల సూచన మేరకు మరలా పక్కాగృహాల నిర్మాణాలు ఆ కాంట్రాక్టర్లకే అప్పగించడమా. లేదా మరొకరికి ఇవ్వడమో జరుగుతుందన్నారు. ఉదయగిరి లేఅవుట్లో ఆప్షన్-3 కింద కాంట్రాక్టర్ 140 పక్కాగృహాల నిర్మాణాలు చేపట్టారన్నారన్నారు. లేఅవుట్లలో మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకొంటామన్నారు. లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేలా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టేలా తగు సూచనలు, సలహాలు అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ పీరా, వర్క్ ఇనస్పెక్టర్ల హర్షవర్ధన్రెడ్డి, చెన్నరాయుడు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ నరసింహా తదితరులు పాల్గొన్నారు.

# కంచి ఆధ్వర్యంలో భారీ ఎత్తున సంక్రాంతి సంబరాలు నేడే

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో నిత్యాన్నదాత, శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్, అనేక సామాజికసేవలందిస్తున్న కంచి పరమేశ్వరరెడ్డి తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక తెలుగు భారతి సేవాసమితి సహకారంతో పెద్దఎత్తున ముందస్తు సంక్రాంతి సంబరాలను 29వ తేదీ ఆదివారం నిర్వహించనున్నారు. ప్రాచీన సాంప్రదాయాలు కనుమరుగుకాకూడదని, నేటి తరానికి కూడా పరిచయం చేయాలన్న లక్ష్యంగా వారసత్వ సంపదను ముందుతరాలకు అందించాలన్న లక్ష్యంగా మామిడితోరణాలు, పసుపుపచ్చనిలో గిళ్ళు, రంగురంగుల రంగవల్లులు, గంగిరెద్దుల, బుడబుక్కల, హరిదాసులతో భోగిమంటలతో పశువుల అలంకరణతో ఆదివారం ఉదయం 9గంటల నుండి రాత్రి 8గంటలవరకు ఈ సంబరాలు నిర్వహిస్తామని పరమేశ్వరరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహిళలకు కుర్చీలాట, సూదిదారం పరుగుపందెం, లెమన్‌స్పూన్, ముగ్గుల పోటీలు, పురుషులకు కుస్తీ, కర్రసాము, కోలాటం పోటీలను నిర్వహిస్తామని, విజేతలకు నగదు బహుమతులందజేసి ప్రోత్సహిస్తామని పరమేశ్వరరెడ్డి వివరించారు. స్థానిక ప్రగతి, మేధా, శ్రీనివాసా, గాయత్రి, పిపిఆర్ఎస్ పాఠశాల విద్యార్థులచే సంక్రాంతి సంబంధిత నృత్యాలు, శాస్త్రీయనృత్యాలు తదితర సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేశామన్నారు. రాత్రికి కార్యక్రమానంతరం బహుమతి ప్రదానం గావిస్తామని ఆయన తెలిపారు. పట్టణంలోని ప్రజలెల్లరూ ఈ కార్యక్రమాల్లో పాల్గొనాలని కంచి పరమేశ్వరరెడ్డి కోరారు.



# ఎంపీడీఓపై జరిగిన దాడి పై నిరసన




**విడవలూరు, మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా గాలివీడు మండలం, మండల పరిషత్ అభివృద్ధి అధికారి అయిన జవహర్ బాబు పై జరిగిన దాడికి నిరసనగా శనివారం విడవలూరు ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఎంపీడీవో నగేష్ కుమార్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎంపీడీవో పై దాడి అనేది చాలా హేయమైన చర్య అని నిందితులపై వెంటనే తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు చేశారు. దీనిపై గౌరవ ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ వెంటనే స్పందించి బాధితున్ని పరామర్శించి నిందితులపై తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినందులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు సమస్యను కూటమి ప్రభుత్వం పరిష్కరిస్తుంది

▶ నూనె మల్లికార్జున్, కాశీరావు బోగినేని



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** కలిగిరి మండలం కందుల వారి పాలెం హరిజనవాడకు సరైన రహదారి లేక కాలనీవాసులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇందులో భాగంగా జనసేన నాయకులు గ్రామంలోని పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా జనసేన జిల్లా నాయకులు నూనె మల్లికార్జున, ఉదయగిరి జనసేన నాయకులు కాశీరావు మాట్లాడుతూ.. గ్రామంలోని పరిస్థితులను ఎమ్మెల్యేకు వివరించడం జరుగుతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వంలోనే ఈ రహదారిని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని తెలియజేశారు. నెల్లూరు జిల్లాలో కూడా జన వాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జనసేన నాయకులు సుందర్ రామిరెడ్డి, నా సేన నా వంతు సభ్యులు కాశీ రావు, అధికార ప్రతినిధి కృష్ణా రెడ్డి, వై.రవికుమార్, జనసేన మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, జనసేన నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డికి సన్మానం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి ముత్తుకూరు సాగునీటి వినియోగదారుల సంఘం ఉపాధ్యక్షుడు దువ్వూరు వివేకానంద రెడ్డి ఆత్మీయ సన్మానం చేసి అభిమానం చాటుకున్నారు. శుక్రవారం తాళ్లపూడి వద్ద జరిగిన రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో ఆయన ఎమ్మెల్యేని కలిశారు. ఎమ్మెల్యే కు పూలమాలవేసి కృతజ్ఞతలు తెలియజేశారు. సాగునీటి వినియోగదారుల సంఘంలో ఉపాధ్యక్ష పదవి ఇచ్చినందుకు సంతోషంగా ఉందని రైతులకు సేవ చేస్తామని ఎమ్మెల్యేకు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చేజర్ల పోలీస్ స్టేషన్ తనిఖీ : ఎస్పీ కృష్ణ కాంత్



**చేజర్ల, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన చేజర్లలోని చేజర్ల పోలీస్ స్టేషన్ జిల్లా ఎస్పీ జి.కృష్ణ కాంత్ శనివారం మధ్యాహ్నం పరిశీలించారు. స్టేషన్ పరిధిలోని మ్యాప్, క్రైమ్ చార్ట్‌ను గ్రేవ్ రికార్డుల పరిశీలించారు. మండల పరిధిలోని వివాదాలు, ప్రముఖ పండగలు, పలు విషయాలను సిబ్బందితో చర్చించారు. అనుమానస్పద మరణాలు, మహిళా సంబంధిత కుటుంబ తగాదాల వివరాలు, మిస్సింగ్ కేసులను సత్వరమే స్పందించి పరిష్కరించాలని ఆదేశించారు. దొంగతనం కేసులలో కోల్పోయిన ప్రాపర్టీ రికవరీపై దృష్టి సాధించాలన్నారు. నమోదైన కేసులలో దర్యాప్తు వేగవంతం చేయాలని పలు సూచనలు చేశారు. ద్విచక్ర వాహనాలలో పోయేటప్పుడు పోలీస్ సిబ్బంది తప్పనిసరిగా హెల్మెంట్ ధరించాలన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది సంక్షేమం, సమస్యలపై ఆరా తీశారు. స్కూల్స్, కళాశాలలో సైబర్ నేరాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ తిరుమల రావు, సిబ్బంది పాల్గొన్నారు.